# జగిత్యాలను అభివృద్ధి చేశా

- మరింత అభివృద్ధి చేసే అవకాశమివ్వండి
- రైతు బజార్‌ను మూయించిన ఘనత కాంగ్రెస్ పాలకులది
- ఆ పార్టీ వాళ్లను నమ్మి మోసపోవద్దు
- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్
- పట్టణంలో విస్తృతంగా ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ



రైతు బజార్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న సంజయ్‌కుమార్, రమణ

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 13: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రైతు బజార్, వివేకానంద మినీ స్టేడియంలో సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రైతు బజార్‌లోని రైతులు, వినియోగదారులు, ప్రజలు, మినీ స్టేడియంలోని వాకర్లను కలుస్తూ జగిత్యాలలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, రైతులు, పట్టణ వాసులకు అనుగుణంగా ఉండేందుకు నాడు ఎమ్మెల్యేగా ఉన్న ఎల్ రమణ రైతు బజార్‌ను నిర్మిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే అయిన వ్యక్తి రైతు బజార్‌ను మూయించాడని, మూత పడ్డ రైతు బజార్‌ను ఆధునీకరించి తెరిపించడంతో నేడు రైతులు, వ్యాపారులు, వినియోగదారులకు ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. అదేవిధంగా అంగడి గద్దెల వద్ద మరో మార్కెట్‌ను, టవర్ సర్కిల్ వద్ద ఉన్న మార్కెట్‌ను సైతం అభివృద్ధి చేయించానని, అన్ని హంగులతో బీట్ బజార్ వద్ద సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను సైతం నిర్మించి ప్రజలకు దూరభారం తగ్గించానన్నారు. పట్టణ వాసుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పట్టణంలో ఓపెన్ జిమ్‌లు, ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశామని, అదేవిధంగా పలు ప్రాంతాల్లో క్రీడా మైదానాలను సైతం ఏర్పాటు చేశామన్నారు. మినీ స్టేడియాన్ని సైతం అభివృద్ధి చేశామన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన తనకు మరో అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

## పార్టీలో చేరిన మైనార్టీ యువత

పట్టణంలోని 43వ వార్డుకు చెందిన సలావొద్దీన్ మున్న ఆధ్వర్యంలో 200 మంది యువకులు, తులసీనగర్‌కు చెందిన 20 మంది యువకులు, ఎఫ్‌సీఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్, జంబిగద్దె ప్రాంతానికి చెందిన రామకృష్ణ, హైదర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 20 మంది మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, గత పాలకులు పట్టణాభివృద్ధి చేయలేకపోయారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రం చేయడంతో పాటు, జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేశారని, అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించారన్నారు. రానున్న ఎన్నికల్లో జగిత్యాల గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను జగిత్యాల ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, నాయకులు బింగి రాజేశం, బద్దం జగన్, ఆనంద్ రావు, సుధాకర్, రంగు మహేశ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ , 43 వార్డ్ కౌన్సిలర్ ఫిర్దౌజ్ నదీం, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ రియాజ్ మామ, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ అసిఫ్, అమీన్ భాయ్, రియాజ్ ఖాన్ , షకీల్, అదిల్ పటేల్, టౌన్ ఉపాధ్యక్షుడు తాజ్, ఈతెమద్ ఉల్ హక్, నాహిద్, అన్సారీ, జమ్ము, సాజిద్, కలీం తలాశ్, ముక్తార్, జాకీర్, జునైద్ పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అనుమల్ల శ్రీనివాస్ అలియాస్ కోర్టు శ్రీను సోమవారం గుండె పోటుతో మృతిచెందాడు. జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ మృతుడి ఇంటికెళ్లి మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## దూదేకుల ఆత్మీయ సమ్మేళనం

పట్టణంలోని నాయీబ్రాహ్మణ సంఘ భవనంలో దూదేకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ఎమ్మెల్యేకు దూదేకుల సంఘం నాయకులు ప్రకటించారు. అలాగే పట్టణ 6వ వార్డు గోవిందపల్లిలోని ఏసు రక్తం చర్చిలో సంజయ్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అజీజ్, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎంఏ ఆరిఫ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగుల కిషన్ గౌడ్, శేఖర్, లవంగ రాజేందర్, రాచర్ల విజయ్, ఆడెపు సత్యం, పెం డెం గంగాధర్, అనిల్, రంగు మహేశ్, సంఘం గౌరవాధ్యక్షుడు వలీ మహ్మద్, ఉపాధ్యక్షుడు రహీం, డైరెక్టర్లు షమీ, షఫీ, షరీఫ్, కుల పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ మండలంలో ప్రచారం

జగిత్యాల రూరల్, నవంబర్ 13: రఘురాములకోట, తిమ్మాపూర్, లక్ష్మీపూర్, గుట్రాజ్‌పల్లి, గుల్లపేట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊరురా డాక్టర్ సంజయ్ కుమార్‌కు మంగళహారతులతో డప్పుచప్పుళ్లతో బతుకమ్మ ఆడుతూ, నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకే ఓటేస్తామని తీర్మానించారు. సమావేశాల్లో సర్పంచులు చెరుకు జాన్, జక్కుల తిరుపతి, ఎంపీటీసీలు నలువాల సునీత, దమ్మ సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, జోగినిపెల్లి సందీప్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, నాయకులు దావ సురేశ్, గాదె శ్రీను, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, చంద్రారెడ్డి, నలువాల లక్ష్మణ్, బియ్య సాగర్, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 18 రోజులు కష్టించండి.. 1825 రోజులు మీ వెంటే ఉంటా...

జగిత్యాల కలెక్టరేట్/రాయికల్, నవంబర్ 13: వచ్చే 18 రోజులు కష్టపడి పని చేయండి.. రానున్న 1825 రోజులు మీ వెన్నంటి ఉండి సేవ చేస్తానని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని గోవింద్‌పల్లెకు చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ యూత్ నాయకులు అక్షయ్, వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి సంజయ్‌కుమార్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన తిరుపతి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన 20 మంది యువకులు, కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జగిత్యాలలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ ప్రేమలత సత్యం, నాయకులు కొలగాని లచ్చన్న, ప్రతాప్, రాజశేఖర్, సర్పంచ్ బత్తిని రాజేశం, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు సత్యనారాయణరావు, నాగాలయం టెంపుల్ చైర్మన్ ధనకంటి ప్రవీణ్, మైనార్టీ అధ్యక్షుడు ఫరీపుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 13: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని పార్టీ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోతారం, బట్టపల్లి, సారంగాపూర్, నాయకపు గూడెం, మ్యాడారం తండా, భీంరెడ్డి గూడెం, రేచపల్లి, లచ్చునాయక్ తండా గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా దండారీ వేడుకలు.. సంజయ్ హాజరు



దండారీ వేడుకల్లో పాల్గొన్న సంజయ్ కుమార్

సారంగాపూర్, నవంబర్ 13: బీర్‌పూర్ మండలంలోని మంగెళ గోండు గూడెంలు, చిత్రవేణి గూడెంలలో ఆదివారం దండారీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగెళ గోండు గూడెంలో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గూడెం ఆదివాసీలు, నాయకులు డప్పు చప్పుళ్లతో సంప్రదాయ వేషధారణలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. వేడుకల్లో జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, సర్పంచులు చంచు శారద-నరేందర్, చిక్రం సుగుణ-మారుతి, మాజీ సర్పంచ్ బన్క శంకర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు రామకిష్టు గంగాధర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘ నాయకులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి పత్రికతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ



పెండ్లి పత్రికలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అజయ్

సారంగాపూర్, నవంబర్ 13: జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఓగుల అజయ్ అనే యువకుడు వినూత్న ప్రచారం చేశాడు. బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన ఓగుల అజయ్ అనే యువకుడు తన సోదరుడి వివాహం సందర్భంగా పెండ్లి పత్రికలతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచాడు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు జై కొట్టాలని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సంజయ్ కుమార్‌ను రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరంచారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గ బరిలో 19 మంది

జగిత్యాల, నవంబర్ 13: జగిత్యాల శాసన సభ నియోజకవర్గ బరిలో 19 మంది పోటీలో ఉన్నారని ఆర్‌వో నరసింహామూర్తి అన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన అనంతరం ఇద్దరి నామినేషన్లను తిరస్కరించామని ఆయన చెప్పారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు మరికొంత మంది నామినేషన్లు సరిగానే ఉన్నాయని, వేముల విక్రమ్ రెడ్డి, దిండు శ్రీనివాస్ నామినేషన్లను స్క్రూటీనీలో తిరస్కరించారు.

## నూతన నియామకం

జగిత్యాల, నవంబర్ 13: తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం(540)రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్‌గా జగిత్యాల జిల్లా బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు రాపాక రవీందర్‌ను నియమించినట్లు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాపాక రవీందర్ మాట్లాడుతూ, తనకు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



రేచపల్లిలో మ్యానిఫెస్టో పత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, నవంబర్ 13: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.